www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
20 నవంబర్ 2023

# విశాల భారతి

తెలుగు దినపత్రిక


2లో

## పతి కోసం సతి

ఎన్నికల ప్రచారంలో లకుమాదేవి ఇంటింటికి తిరుగుతూ బండి రమేష్ కి ఓటు వేయాలని ప్రచారం



## ఎర్రజెండా... గుండెల నిండా

పట్నంలో సీపీఎం విస్తృత ప్రచారం

కమ్యూనిస్టు పార్టీకి తరగని స్పందన 3




## మళ్లీ గాంధీని గెలిపిద్దాం.. అభివృద్ధిని కొనసాగిద్దాం 4

## ఎన్నికల్లో పార్టీలు కాదు.. ప్రజలు గెలవాలి 4








# దర్జాగా కబ్జా

## మక్త చెరువు మాయం

- కబ్జాలపూర్ గా మారిన మియాపూర్
- కబ్జా కోరుల చేతిలో మాయమైన మక్త చెరువు
- ఎన్నికల హడావిడిలో అధికారులు..ఇదే అదునుగా అక్రమార్కుల కబ్జాపర్వం
- శేరిలింగంపల్లి మండలంలో కనుమరుగవుతున్న ప్రభుత్వ స్థలాలు,పార్కులు
- తమకేమీ పట్టనట్లుగా జిహెచ్ఎంసి అధికారులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

**శేరిలింగంపల్లి- విశాల భారతి**

తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ మహానగరంలో కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ గా శేరిలింగంపల్లి నిలుస్తుంది. నవ్విపోదురుగాక...నాకేమి సిగ్గు అన్నట్లుగా కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, పార్క్ స్థలాలు, ప్రైవేటు స్థలాలు ఏవైనా సరే అధికారపక్షం అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. నిత్యం శేరిలింగంపల్లి పరిధిలో ఎదో చోట ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతూనే ఉన్నాయి. వెలుగులోకి వచ్చిన వార్తలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నామంటూ చేతులు దులుపుకోవడంతోనే సరిపోతుండటంతో శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు కనుమరుగైపోతున్న దుస్థితి ఏర్పడింది.దస్తావేజులు ఉండి, సొంత స్థలంలో ఇళ్లు కట్టుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా.. లేవా అని ఆరా తీసే పంచాయతీ అధికారులు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు జరగుతున్నా పట్టించుకోవడం లేదు. అడుగు ప్రభుత్వ భూమి కబ్జా అయితేనే ఆగమాగమయ్యే అధికారులు తమ కార్యాలయం ముందు దాదాపు రెండు కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అయితే మాత్రం చూస్తు ఉంటడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కీసరలోని మండలంలోని చాకరి కుంట కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కుకుంది. సుమారు కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతమవుతోంది. అక్రమ నిర్మాణాలు పుట్టగొడుల్లా వెలుస్తున్నాయి. అన్ని డాక్యుమెంట్స్ ఉండి సొంత స్థలంలో ఇళ్లు కట్టుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా..లేవా అని ఆరా తీసే అధికారులు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు జరగుతున్నా పట్టించుకోవడం లేదు.అడుగు ప్రభుత్వ భూమి కబ్జా అయితేనే ఆగమాగమయ్యే అధికారులు శేరిలింగంపల్లి మండలంలోని మక్త మహబూబ్ పేట్ దాదాపు రెండు 4 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అయితే మాత్రం చూస్తు ఉంటడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. శేరిలింగంపల్లి మండలంలోని మక్త చెరువు కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కుకుంది.4 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది.ఇళ్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని నిరీక్షిస్తుంటే..మరోపక్క అక్రమార్కులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారు. మమల్ని ఎవ్వరు ఏమీ చేయలేరనే ధీమాతో అక్రమార్కులు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. గజం జాగను అక్రమిస్తేనే ఆగ్రహించే రెవెన్యూ అధికారులు,దాదాపు 500 గజాల స్థలం రూ.4 కోట్ల విలువైన భూమి ఆన్యాక్రాంతం అవుతుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు.శేరిలింగంపల్లి మండల కేంద్రం మక్త మహబూబ్ పేట్ 121 సర్వే నెంబర్ లో సుమారు 24 ఎకరాల్లో మక్త చెరువు విస్తరించి ఉంది.అది కాస్త కబ్జా లతో కుచించుకుపోయి నేడు 15 ఎకరాలు మాత్రమే మిగిలింది.గతంలో ఈ చెరువులో గ్రామానికి చెందిన రజకులు

### అధికారుల నిర్లక్ష్యం...!

అధికారుల నిర్లక్ష్యంతో ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు జరిగాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయాల విలువ చేసే భూమిని కబ్జా చేసి దర్జాగా అక్రమార్కులు నివాసం ఉంటుంటే రెవెన్యూ అధికారులు,జిహెచ్ఎంసి అధికారులు,ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు తమ భాద్యతను సక్రమంగా నిర్వహించి ఉంటే కళ్ల ముందు జరుగుతున్న చెరువు కబ్జాను అడ్డుకునేవారని గ్రామస్థులు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.

# పతి కోసం సతి



**కూకట్పల్లి, విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ గెలుపు కోసం సతీమణి బండి లకుమాదేవి బాలాజీ నగర్ లోని హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బండి లకుమాదేవి ప్రచారం చేశారు. ఇందులో భాగంగా సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు పాదయాత్రలో పాల్గొన్నారు కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే దర్శనమిస్తున్నాయని బి ఆర్ఎస్ ప్రభుత్వంలో గోరంత చేసి కొండంత ప్రచారం తప్ప వాళ్లు చేసింది ఏమీ లేదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గం లోని సేవాలాల్ నగర్ కైతలాపూర్ 15త్ ఫేస్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బండి రమేష్ సతీమణి లకుమాదేవి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు హస్తం గుర్తుకు ఓటు వేసి బండి రమేష్ ను గెలిపించండి కూకట్పల్లి అభివృద్ధికి తోడ్పడాలని లకుమాదేవి తమ అభిప్రాయాన్ని తెలిపారు ప్రజా సేవ చేసేందుకే బండి రమేష్ ఈ ఎన్నికల పోటీలో పాల్గొన్నారు అని ఆమె వివరించారు ఏ కాలనీ కి వెళ్లిన మంచి స్పందన లభిస్తుందని ఆమె తెలియపరిచారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రభుత్వ పథకాల హామీలను నిలబెట్టుకునే పార్టీ అని పేర్కొన్నారు కొన్ని పార్టీలు ప్రజలను మభ్యపెట్టే విధంగా చూస్తున్నాయని వాటికి మోసపోవద్దని కొనియాడారు ఈ నెల 30వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి భారి మెజార్టీతో బండి రమేష్ ను గెలిపించాలని అభ్యర్థించారు. కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బండి రమేష్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి 20 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్ జహంగీర్ మహిళా ప్రెసిడెంట్ మారుతీ లక్ష్మి మనీ ప్రవీణ్ పాల్గొన్నారు



# దర్జాగా కబ్జా

**▶▶ మొదటిపేజీ తరువాయి**

దోబీఘాట్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగించేవారు.రానురాను చెరువులో నీరు కలుషితం కావడంతో రజకులు బోరు వేసుకొని కొంత కాలం బట్టలు ఉతికారు.అ దోభీఘాట్ కూడా శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రంగా నిమగ్నంమై ఉండడంతో కొంత మంది అక్రమార్కులు ఇదే అదునుగా భావించి చెరువును కబ్జా చేశారు. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని స్థలంలో భారీ నిర్మాణాన్ని చేపట్టారు.ఈ అక్రమ నిర్మాణాలను స్థానికులు అడ్డుకోగా కబ్జాదారులు వారిపై దౌర్జన్యానికి పాల్పడారు.ఈ విషయాన్ని స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా కబ్జా దారులకే వత్తాసు పలుకుతున్నారని వాపోతున్నారు.ఈ తతంగమంతా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో జరుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.రెవెన్యూ అధికారుల కళ్ల ముందే చెరువు కుంట ఎఫ్టీఎల్ ఆన్యాక్రాంతం అవుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అడుగు ప్రభుత్వ భూమి కబ్జా అయితేనే ఆగమాగమయ్యే అధికారులు దాదాపు నాలుగు కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అయితే మాత్రం చూస్తు ఉంటడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎఫ్టీఎల్లో నిర్మాణాలు చేపడుతుంటే తమకేం పట్టనట్టు రెవెన్యూ, జిహెచ్ఎంసి,అధికారులు వ్యవహరిస్తుంటడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.దస్తావేజులు ఉండి, సొంత స్థలంలో ఇళ్లు కంటుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా లేవా అని ఆరా తీసే అధికారులు ఎఫ్టీఎల్ భూమిలో నిర్మాణాలు చేపడితే ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు.అదే విధంగా చెరువు శిఖం,నాలాల వద్ద నిర్మాణాలు చేపడితే కూల్చివేసే ఇరిగేషన్ అధికారులు చెరువు కుంట ఎఫ్టీఎల్ పరిధిలో పెద్ద ఎత్తున నిర్మాణాలు జరిగితే సంబంధిత అధికారులు పత్తాలేకుండా పోయారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయ నాయకుల అండదండలు...

**మక్త చెరువు కబ్జా చేసిన అక్రమార్కులకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, నిర్మాణాల వెనుక రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఓట్ల రాజకీయం కోసమే స్థానిక నాయకులు కబ్జా దారులపై చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.మక్త చెరువు ఎఫ్టీఎల్లో ఆక్రమణదారులు దర్జా గా కబ్జా చేసి నిర్మాణాలు చేస్తుంటే ప్రజా ప్రతినిధులకు కనపడటం లేదా అని గ్రామస్థులు స్థానిక నాయకులను ప్రశ్నించి నిలదీస్తున్నారు.ఓట్ల కోసం కాకుండా,ఎఫ్టీఎల్ స్థలాలను, ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గ్రామస్థులు కోరుతున్నారు**

# పెళ్ళికొడుకు విందు నీకు... ఓటు మాకు



**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:**

ఎన్నికలవేళ వింత అనుభవాలు ఎదురవుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఈ ఫోటోను చూస్తే కంటోన్మెంట్ నియోజకవర్గంలో జరిగిన ప్రచారం ఎలా ఉందో కళ్ళకు కట్టినట్టు కనిపిస్తోంది. అప్పుడే పెళ్లి పూర్తి చేసుకొని కారులో ఇంటికి బయలుదేరిన ఓ పెళ్లి స్థానిక కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జెఎంఆర్ పార్టీ కరపత్రాన్ని ఆయనకు పంచుతూ పెళ్ళికొడుకు నీ ఓటు నాకు, పెళ్లి విందు నీకు అంటూ ప్రచారం చేశారు. ఈ వింత కారే ఈ వింత ఫోటోను చూసిన స్థానికులు ఒకసారి నవ్వుల పువ్వులు వికసించాయి.. ఎన్నికల ప్రచారంలో ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టేటట్టు లేరు ఈ నాయకులు. బిందు అయినా చావు అయినా మరేదైనా కూడా నాయకులే సొంతంగా ముందుకు వెళ్లి వారిని కలిసి వారితో భాగస్వామ్ అవుతూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షులుగా పనిచేసిన జక్కుల ఎన్నికల ప్రచార తీరు వేర్ అంటూ స్థానికులు మీడియాకు వివరించారు. కృష్ణారెడ్డి కాలనీ సంజీవయ్య నగర్ కాలనీ రిలయన్స్ విల్లా అయ్యప్ప సొసైటీ గ్రీన్ఫీల్డ్ హనుమాన్ జి సొసైటీ, విట్టల్ నగర్ చిన్నతోకుంట న్యూ బోయిన్పల్లి వార్డ్ వన్ లో పాదయాత్ర నిర్వహించగా స్థానిక టిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితతో పాటు బాబురావు మొయినుద్దీన్ బాబుల్ రావు రాజు శ్రవణ్ విజయ్ సాయికుమార్ అనిల్ సాయిల్ మాన్ 0 సునీల్ శివ రాజు టింకు ఆసిన్ ఖాన్ ఏ నరసింహారావు ప్రభుగుప్తా తదితరులుపాదయాత్రలో పాల్గొన్నారు.




# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మొవ్వ సత్యనారాయణ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

బీజేపీ శేరిలింగంపల్లి టికెట్ ఆశించి భంగపడ్డ బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు మొవ్వ సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీతో కలిసి కేటీఆర్ ను కలిసిన మొవ్వ తన అనుచరులతో కలిసి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.వారికి కేటీఆర్ బీఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం భారతీయ జనతాపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మొవ్వ సత్యనారాయణ బీజేపీ అధిష్టానం తీరుపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జీహెచ్సీ పరిధిలో 18 లక్షల మంది ఉన్న కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒక్కరికి కూడా బీజేపీ టికెట్ కేటాయించలేదని, బీఆర్ ఎస్ పార్టీలో కమ్మ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ పార్టీ గెలుపుకోసం శాయశక్తుల కృషి, రానున్న ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి శేరిపూడి నియోజకవరంలో ఆరేకపూడి గాంధీ గెలుపు కోసం కృషి చేశారు. ఈ కార్యక్రమంలో బరాస నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు.

# సర్వమత సమ న్యాయమే కేసీఆర్ లక్ష్యం- కేటీఆర్

## మియాపూర్ కల్వరి టెంపుల్ లో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న బ్రదర్ సతీష్,కేటీఆర్

**శేరిలింగంపల్లి - విశాల భారతి**

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, మరోసారి కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు జరగాలని ఆదివారం మియాపూర్ కల్వరీ టెంపుల్ లో శేరిలింగంపల్లి బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావుతో కలిసి మంత్రి కేటీఆర్ ఉదయ కాలపు ఆరాధనలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కల్వరీ టెంపుల్ అధినేత బ్రదర్ సతీష్ కుమార్ ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వదించారు. దేవుడి ఆశీర్వాదం, ప్రజల సహకారంతో ఈ ఎన్నికల్లో మరోసారి బీఆర్ ఎస్ గెలుస్తుందని, అన్ని సంఘాలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలంతా బీఆర్ ఎస్ వెంట ఉన్నారని అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని, కూకట్ పల్లిలో కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని క్రైస్తవ సమాజాన్ని కేటీఆర్ కోరారు.



# ఎర్రజెండా... గుండెల నిండా





**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

దొరలకు, నిజాం రజాకార్ల రాచరికానికి వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగిసిన చారిత్రక తెలంగాణ సాయుధపోరాటానికి కేంద్ర బింధువుగా నిలిచి, పోరాట యోధుల వారసత్వాన్ని పునికిపుచ్చుకొని ఇబ్రహీంపట్నం ప్రాంతంలో రెపరెపలాడింది ఎర్రజెండా. ఉద్యమమే ఊపిరిగా, ప్రజలే ప్రాణంగా, పేదల బతుకుల్లో వెలుగులు నింపడం కోసం అహర్నిశలు కృషిచేశారు కమ్యూనిస్టు నేతలు. బూర్జువా, భూస్వాముల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి సమసమాజ స్థాపన కోసం పోరాడిన పాషా, నరహరిలాంటివారిని నాటి పాలకులు అంతమొందించారు. వారు భౌతికంగా ప్రజలకు దూరమైనప్పటికీ నేటికీ ఇబ్రహీంపట్నం ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారు. అంటరానితనం, వెట్టిచాకిరీ విముక్తి కోసం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కూలీ రేట్లు పెంచాలని పోరాటాలు చేసిన ఆ మహనీయుల వారసత్వాన్ని గుండెలకు హత్తుకొని కమ్యూనిస్టుల పోరాటాలు సాగాయి.

ఇబ్రహీంపట్నంలో పాషా, నరహరి హత్య తరువాత వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి కొండిగారి రాములును అత్యధిక మెజార్టీతో గెలిపించారు ప్రజలు. అదే స్ఫూర్తితో రెండు పర్యాయాలు ఆయన శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. మళ్లీ 2004లో మస్కు నర్సింహ మరోమారు గెలుపొందారు. స్థానిక సంస్థల్లో కూడా మంచి పలితాలు సాధించారు. ఆనాటి నుంచి నేటివరకు వారి స్ఫూర్తితోనే ఉద్యమాలు సాగిస్తున్నారు. నేటి నాయకత్వం వారు వదిలేసిన ఆదర్శాలతో ఎర్రజెండాను అందుకుని వారి కలల సాకారం కోసం ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయి.

ఒకనాడు ఎర్రజెండా రెపరెపలు, నిర్బంధాలు, రైతాంగ, కార్మిక పోరాటాలతో కమ్యూనిస్టుల ఖిల్లాగా ఉన్న ఇబ్రహీంపట్నంలో కొంతకాలంగా ఎర్రజెండా మెరుపులు తగ్గిపోయాయి. బూర్జువా పార్టీల ప్రాబల్యం, నేతలు ఇతర పార్టీల్లోకి వలస వెళ్లడం, ఉద్యమాలు కాస్త నీరసించడం మూలంగా కమ్యూనిస్టులు వెనుకబడ్డారు. అయినా కానీ ఉన్న నాయకత్వం, క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ పోరాటాలు సాగించాయి. రైతు, కూలీ, కార్మిక పోరాటాలు చేసి, వారి సమస్యల పరిష్కారానికి మాత్రం ఎర్రజెండానే తోడుగా నిలుస్తూనే ఉంది.

తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో కమ్యూనిస్టుల ప్రభావం తగ్గిపోయిందనడం వాస్తవం. ఈ క్రమంలోనే ఇబ్రహీంపట్నం ప్రాంతంలోనూ కొన్నాళ్లు కమ్యూనిస్టు నాయకులు, వారి ఉద్యమాలు స్తబ్దుగా ఉన్నాయి. ఇతర పార్టీలతో పొత్తుల కోసం వెంపర్లాడటం వారికి పెద్ద మైనస్‌గా మారింది. కుదిరితే కాంగ్రెస్, లేదంటే బీఆర్ఎస్... ఎవరో ఒకరు పొత్తు మాత్రం కామన్ అనే చందంగా వారి వ్యవహార శైలి ఉండటంతో ప్రజల్లోనూ కొంత నిరాసక్తత వచ్చింది. ఈ తరుణంలో రాష్ట్రంలో, ఇబ్రహీంపట్నంలో సీపీఎం పని అయిపోయిందనే విమర్శలూ ఇతర పార్టీల నుంచి విన్పించాయి. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తే భిన్నంగా కన్పిస్తున్నాయి.

**'గ్రామాల్లో బ్రహ్మరథం'**

మంచాల మండలంలో తిరుగులేని శక్తిగా ఉండేది సీపీఎం పార్టీ. కాలక్రమేణా కొన్ని స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీకి ఎక్కువ ఓట్లు ఈ మండలం నుంచే వస్తాయని వారి అంచనా. అయితే నేతలు, కార్యకర్తలు పార్టీని వీడటంతో కొంత సంశయం ఉండేది. ప్రచారం నిమిత్తం గ్రామగ్రామానికి వెళ్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. జనాలు స్వచ్ఛందంగా తరలివస్తూ కమ్యూనిస్టుల అవసరం తమకుందని భరోసానిస్తున్నారు. యాచారం, ఇబ్రహీంపట్నం మండలాల్లోనూ సీపీఎం పార్టీ పట్ల ప్రజలు ఆసక్తిని కనబరుస్తున్నారు. గతంలో కమ్యూనిస్టు నేతలు చేసిన పనులను నెమరువేసుకుంటున్నారు. ఇప్పటి నేతల పనితీరును, గతంలో కమ్యూనిస్టు పార్టీల పనితీరును బేరీజు వేసుకుంటున్నారు. అర్బన్ ప్రాంతంలోనూ సీపీఎం పార్టీకి ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. తుర్కయంజాల్, ఆదిభట్ల, పెద్దఅంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఆ పార్టీకి కొంతమేర క్యాడర్ ఉంది. వీరంతా స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటూ, సీపీఎం జెండాను, అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సీపీఎం పార్టీకి ఓటేసి గెలిపిస్తే చేసే పనులను వివరిస్తున్నారు. దీంతో ప్రజలనుంచి మంచి స్పందన వస్తోందని చెబుతున్నారు నేతలు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలతో సామాన్య ప్రజలు విసిగివేసారిపోతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉప్పు, పప్పు కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. అమ్మబోతే అడవి. .కొనబోతే కొరివిలా తయారయ్యాయి పరిస్థితులు. సంక్షేమ పథకాలు అందరికీ అందడం లేదు. రైతులకు గిట్టుబాటు ధరలు అందడంలేదు. వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలను బలోపేతం చేస్తే తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావని ప్రజలకు వివరిస్తున్నారు నేతలు.

పాషా, నరహరి స్ఫూర్తితో, శాసనసభ్యులుగా నిస్వార్థంగా సేవలందించిన కొండాగారి రాములు, మస్కు నర్సింహ ఆశయాలతో ఇబ్రహీంపట్నంలో మరోసారి ఎర్రజెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా ఆ పార్టీ నేతలు ప్రచారంలో మునిగితేలుతున్నారు. ప్రతిరోజూ రాష్ట్ర స్థాయి నాయకులను తీసుకొచ్చి ప్రజలతో మమేకం అవుతున్నారు. ఎర్రజెండా ఆవశ్యకతను, కమ్యూస్టుల పోరాటాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజల నుంచి సీపీఎంకు వస్తున్న స్పందన పట్ల నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు నిద్రాణస్థితిలో ఉన్న పార్టీ నేతలకు, క్యాడర్‌కు ఇది ఉత్సాహాన్నిస్తోంది. భవిష్యత్ మనదేనన్న నమ్మకంతో ముందుకెళ్తామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు సీపీఎం నేతలు.

## సీపీఎంకు విశేష స్పందన

బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పొత్తు కోసం చేతులు చాపి, తీరా వారు హ్యాండిచ్చాక సీపీఎం నేతలకు తత్వం బోధపడినట్లయింది. చేసేది లేక ఒంటరిగా పోటీ చేయడం అనివార్యమైంది. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం అభ్యర్థిగా చెన్నారెడ్డిగూడానికి చెందిన పగడాల యాదయ్యను ఎంపిక చేసింది ఆ పార్టీ. అప్పటిదాకా ఎన్నికల్లో పోటీ చేస్తామో లేదో అన్న సంశయంలో ఉన్న ఆ పార్టీ నేతలకు ఇది కాస్త ఒత్తిడికి గురిచేసింది. ఉన్న కాస్త వ్యవధిలో ఎలా జనాల్లోకి వెళ్లాలన్న సమాలోచనలు మొదలు పెట్టారు. ఒకట్రెండు రోజుల్లోనూ వాహనాలు, ఇతరత్రా సరంజామా రెడీ చేసుకొని ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. నామినేషన్‌కు ఒకరోజు ముందు కిందిస్థాయి నాయకులను, సానుభూతి పరులను అలర్ట్ చేశారు నేతలు. ఎంతలేదన్నా వంద రెండొందల మంది వస్తారని అంచనా వేసుకున్నారు. ఇబ్రహీంపట్నంలోని పార్టీ ఆఫీసు ప్రాంగణానికి రావాలని కోరారు. ఆరోజున సీపీఎం శ్రేణులు తరలివచ్చిన తీరుతో ఆశ్చర్యానికి గురికావడం ఆ పార్టీ నాయకత్వం వంతైంది. వందల్లో వస్తారనుకున్న కార్యకర్తలు కాస్తా స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చారు. సీపీఎం ఆఫీసు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు, అక్కడ నుంచి ఆర్డీవో ఆఫీసు వరకు సీపీఎం శ్రేణుల ర్యాలీ ఓ అద్భుతంలా సాగింది. దారిపొడవునా ఎర్రజెండా రెపరెపలు, రెడ్ షర్ట్స్‌తో కవాతు చూస్తే నాటి వైభవం తిరిగి వచ్చిందా అన్నట్టు సాగిందంటున్నారు విశ్లేషకులు.



## మళ్లీ గాంధీని గెలిపిద్దాం..
# అభివృద్ధిని కొనసాగిద్దాం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కోసం మయూరి నగర్ కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ర్యాలీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని,మయూరినగర్ కాలనీవాసులతో కలసి ప్రజలకు శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో చేపట్టిన ఇంటింటిప్రచారానికి,ప్రజలనుంచి మంచి స్పందన ఉందని,మళ్లీ గాంధీకే తమ మద్దతు అంటూ ప్రజలు చెబుతున్నారన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు,తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేతని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,కాలనీ అధ్యక్షులు నారాయణరావు,రామరాజు, కిషోర్, ప్రవీణ్ రెడ్డి,సోమేశ్వర్ రెడ్డి,హరి,ఫ్రాన్సిస్ రెడ్డి,ప్రేమ్, గోపాల్ రెడ్డి, సుబ్బారాజు, జాంగీర్,విష్ణు,రమేష్ బాబు, వెంకట్ రెడ్డి,ఈశ్వరరావు, వినోద్, కృష్ణ,రంగారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే
# బీజేపీకి ఓటెయ్యండి

**బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 10 లక్షల ఆరోగ్య భీమా**

**బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్ , విశాలభారతి:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి లోని పలు బస్తీలు, కాలనీల నుండి పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరగా, వారికి ఆయన కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పేదవాడికి పట్టెడన్నం పెట్టని పార్టీ బి.ఆర్.ఎస్ అయితే గత మూడేళ్లుగా ఉచితంగా రేషన్ అందిస్తూ మరో 5 ఏళ్ళు పొడిగించిన పార్టీ బిజెపి అని అన్నారు.కరోనా కాలంలో ఉచితంగా వ్యాక్సిన్లు అందించి దేశ ప్రజలందరినీ రక్షించిన పార్టీ బిజెపి అని అన్నారు. అవినీతిలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ను మించిపోయిందని, అభివృద్ధిలో బిజెపిని అందుకోవడం ఎవరి వల్ల కాదని అన్నారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.



ప్రతి కుటుంబానికి 10 లక్షల ఆరోగ్య భీమా తో పాటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నుండి రమణారెడ్డి, వివిధ పార్టీల నుండి నాగన్న నరేన్ నరేందర్ కార్తీక్ అండ్ కిరణ్ యాదవ్ టీం తో పాటు సుమారు 500 మంది బిజెపిలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు నందనం దివాకర్, పరుష వేణు, మోతె శ్రీనివాస్ యాదవ్, గరిగే శేఖర్ ముదిరాజ్, ఏర్వ వెంకట్, జగన్ మోహన్ రావ్, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



# ఎన్నికల్లో పార్టీలు కాదు..
# ప్రజలు గెలవాలి



**మహిపాల్ రెడ్డి వెనకాల లీడర్లు.. నా వెంట ప్రజలున్నారు**

**అధికారం లేకున్నా మీ సేవకుడిగా పని చేశా**

**నన్ను గెలిపించండి.. ఇంటి బిడ్డలా సేవ చేస్తా**

**బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**

**ముత్తంగి, చిట్కుల్ గ్రామాలలో బిఎస్పీ ఎన్నికల ప్రచారం**

**పటాన్ చెరు-విశాలభారతి**

ఎన్నికల్లో గెలవాల్సింది పార్టీలు కాదు ప్రజలని పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పటాన్ చెరు మండల పరిధిలోని తన స్వగ్రామం చిట్కుల్ తో పాటు ముత్తంగి, ఇస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బహుజన సబండవర్గాల బిడ్డలు చట్టసభల్లో గొంతు ఎత్తితేనే మన వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని తెలిపారు. బహుజన సబ్బండ వర్గాల ఆత్మ గౌరవమే లక్ష్యంగా పని చేస్తున్న మనల్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మోసం చేశాయని ఆరోపించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెంట లీడర్లు ఉంటే గరీబోళ్ల బిడ్డ అయిన నా వెంట పటాన్ చెరు నియోజకవర్గ ప్రజానీకం ఉందన్నారు. నన్ను గెలిపిస్తే ఇండ్లు లేని మన ప్రాంత నిరుపేదలకు ప్రతి ఒక్కరికి 100 గజాల చొప్పున ఇండ్ల పట్టాలను అందిస్తానని హామీ ఇచ్చారు. నవంబర్ 30వ తేదీన ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచి



ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనకు గెలిపించాలని నీలం మధు విజ్ఞప్తి చేశారు.

**మాదరంలో నీలం మధు రోడ్ షో..**

పటాన్ చెరు నియోజకవర్గం బీఎస్పి పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మాదారం గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్వచ్ఛందంగా తరలి వచ్చిన ప్రజలు రోడ్ షోలో భాగంగా ప్రతి వాడలోను ప్రతి ఒక్కరు ప్రేమ ఆప్యాయతలు చూపించారు. రోడ్ షో అనంతరం గ్రామంలో జరిగిన సభలో భారీ ఎత్తున బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీ నుండి కార్యకర్తలు నీలం మధు ముదిరాజ్ అధ్వర్యంలో బీఎస్పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన అంబేద్కర్ యూత్ మంత్రి అశోక్, మంత్రి లక్ష్మి, మంత్రికుంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, నాయకులు తోట్ల రామ కృష్ణ, నర్సింహులు, గోవిందు, మాచబోయిన వెంకటేష్, లింగమ్మ, దువ్వకుంట మల్లేష్ తదితరులకు నీలిరంగు కండువాలు వేసి నీలం మధురాజ్ పార్టీలోకి ఆహ్వానించారు.



# కమ్మ సామాజిక వర్గంలో చిచ్చుకు కాంగ్రెస్ యత్నం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

తెలంగాణలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అన్ని రాజకీయ పార్టీలు తమ శక్తియుక్తులను ఒడ్డుతున్నాయి. అందుకు అనుగుణంగా తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో విధానంతో ముందుకు వెళుతుంది. కానీ దాదాపుగా రెండు దశాబ్దాలుగా తెలంగాణలో అధికారం కోల్పోయి ఆపసోపాలు పడుతున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, అధికారాన్ని తమ హస్తగతం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో నానా తంటాలు పడుతుంది. అందుకు ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం అవలంభిస్తున్న తీరు, చేస్తున్న ప్రచారం అస్యాస్యస్పదంగా మారుతుంది. అయినా నవ్విపోతే నాకేంటి సిగ్గు అన్నచందగా వ్యవహరిస్తుందన్న విమర్శలు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఇప్పుడు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ వ్యవహారంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం, వ్యవహరిస్తున్న తీరు, అవలంభిస్తున్న విధానాల పై పలువురు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నేతలు పడుతున్న పాట్లు, చేస్తున్న గ్లోబెల్స్ ప్రచారం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

**బాబు అరెస్ట్ ను వదలని హస్తం నేతలు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పరిణామాలు, రాజకీయ నేపథ్యంలో మాజీమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారు. బాబును అర్ధరాత్రి అరెస్ట్ చేసి న్యాయస్థానానికి తీసుకువెళుతున్న క్రమంలో అడుగడుగునా టీడీపీ శ్రేణులు అడ్డుపడ్డాయి. తమ నాయకుడికి అండగా నిలిచాయి. దారిపొడుగునా జనాలు బారులు తీరారు. చంద్రబాబును అరెస్ట్ చేసి తరలిస్తున్న క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ వియ్యంకుడు ముత్తవరపు సురేష్ బాబు పోలీసులను వారించి బాబుకు అండగా నిలిచారు. బాబుతో పాటే మేమూ అంటూ ఎన్ ఎస్ జీ కమాండోలతో పాటే ఆయన ప్రయాణం అయ్యారు. అదే బాబు కాన్వాయ్ లో తాడేపల్లి వరకు దారి పొడుగునా ఎన్ ఎస్ జీ కమాండోలతో పాటే నిల్చుని ప్రయాణం సాగించి అరెస్ట్ ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులతో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అయినా బాబును వదలలేదు. కోర్టుకు వెళ్లే వరకు తానూ వెంటే ఉన్నారు. అప్పుడు ఒక్క తెలంగాణ కాంగ్రెస్ నాయకుడు కూడా ఇదేంటని అడగలేదు. అరెస్ట్ ను ఖండించలేదు. కానీ బాబు అరెస్ట్ తర్వాత ఆ సానుభూతిని ఈ ఎన్నికల్లో సొమ్ము చేసుకునేందుకు కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు.

**తెలుగు తమ్ముళ్లపై పనిచేయని కాంగ్రెస్ స్కెచ్**

చంద్రబాబు అరెస్ట్ ను తమ స్వార్ధ ప్రయోజనాలకు వాడుకుని తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి తెలుగు తమ్ముళ్లను భాగస్వామ్యం చేసేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా టీడీపీ శ్రేణులు వారి మాటలను నమ్మే స్థితిలో లేరనేది వాస్తవం. ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కొంతమంది టీడీపీ కార్యకర్తలు ఇటీవల కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసిన క్రమంలో టీడీపీ, కాంగ్రెస్ కండువాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఇది మిగతా టీడీపీ శ్రేణులకు ఏమాత్రం నచ్చలేదు. వారిని ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ నేటికి కూడా కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలని టీడీపీ శ్రేణులకు అధిష్టానం నుండి ఎలాంటి హామీ రాలేదని, కాంగ్రెస్ కు సపోర్ట్ చేసేందుకు టీడీపీ శ్రేణులు సిద్ధంగా లేరని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. అయినా కొంతమంది నాయకుల అత్యుత్సాహం వల్ల పార్టీ శ్రేణుల్లో అయోమయానికి కారణం అవుతుందని చెబుతున్నారు. ఇదంతా పీసీసీ చీఫ్ టీడీపీ శ్రేణులను అయోమయానికి గురి చేసేందుకు చేస్తున్న ఎత్తుగడగా వారు అభివర్ణిస్తున్నారు.

**బాబు వెన్నంటి ఉన్న గాంధీ వియ్యంకుడు ముత్తవరపు**

బాబు అరెస్ట్ ను అడ్డుకున్న వారిలో శేరిలింగంపల్లి బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ వియ్యంకుడు ముత్తవరపు సురేష్ బాబు ఒకరు. సెక్యూరిటీతో కలిసి బాబు వెంటే ప్రయాణం సాగించిన ముత్తవరపు సురేష్ బాబు ఏపీలోనే కాదు తెలంగాణలోనూ ఆయనకు మద్దతుగా జరిగిన అనేక కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారు. సంధ్యా కన్వెన్షన్ లో బాబు సంఘీభావ సభలోనూ టీడీపీ నాయకుడు, సినీ నటుడు మురళీ మోహన్ ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. అలాగే గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని బాబుకు అండగా నిలిచారు. అటు బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ సైతం బాబు అరెస్ట్ ను ఖండించడమే కాకుండా ఆయనకు మద్దతుగా ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ విషయాలన్నీ తెలుగు తమ్ముళ్లకు తెలియనివి కావు. దీన్నిబట్టి అర్ధమవుతుంది గాంధీ కుటుంబం చంద్రబాబు నాయుడికి ఎంతదగ్గరో, బాబు పట్ల గాంధీ కుటుంబం ఎప్పటికి కృతజ్ఞ్యతా భావంతో ఉంటుందన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. ఇదంతా ఓట్ల కోసం కాంగ్రెస్ షో చేస్తుందన్న విషయం కాస్త ఆలస్యంగానైనా గ్రహించిన తెలుగు తమ్ముళ్లలో అంతర్మథనం ప్రారంభమైనట్లు తెలుస్తుంది. ఎవరి మీద కోపమో మరెవరిమీదో చూపించడం సరికాదని తెలుగు తమ్ముళ్లు పునరాలోచనలో పడినట్లు ఆపార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

# 'హస్తం'కు హాయ్ హాయ్..
# కాటకు జై జై..

## పటాన్ చెరులో హోరెత్తుతున్న కాంగ్రెస్ ప్రచారం

## రోజు రోజుకు పెరుగుతున్న కాట క్రేజ్

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికల జోరు



**పటాన్ చెరు-విశాలభారతి**

పటాన్ చెరు నియోజకవర్గంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనం హస్తం పార్టీకి హాయ్ హాయ్..కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ కు జై జై అంటున్నారు. ఒక వైపు కాట శ్రీనివాస్ గౌడ్ కు రోజురోజుకు ప్రజల్లో క్రేజ్ పెరుగుతుండగా, ఆయనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు సాగుతున్నాయి. దీంతో హస్తం పార్టీ నాయకులు, కార్యకర్తలు కాట శ్రీనివాస్ గౌడ్ గెలుపు కోసం మరింత హుషారుగా పని చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో గ్రాఫ్ పెరుగుతుండడంతో పటాన్ చెరు నియోజకవర్గంలో పార్టీకి, అభ్యర్థికి అదే స్థాయిలో ఆదరణ పెరుగుతోంది. కాట శ్రీనివాస్ గౌడ్ నిత్యం నియోజకవర్గంలో రోడ్ షోలు, సమావేశాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. తనకు ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వారికి దగ్గరవుతున్నారు. వివిధ పార్టీల నుంచి కాట శ్రీనివాస్ గౌడ్ కు మద్దతుగా జోరుగా చేరికలు కొనసాగుతున్నాయి. దీంతో హస్తం పార్టీ మరింత బలపడుతోంది.







## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..

### అమీన్ పూర్ లో బీఆర్ఎస్ పార్టీకి షాక్..

### కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్

కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ కు మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. అమీన్ పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్, పటేల్ గూడ గ్రామ అధ్యక్షుడు యాదగిరి బృందం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనన్న అభిమాని శ్రీకాంత్ రెడ్డి నూతనంగా పాడించిన పాటను ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్. పటాన్ చెరు మండలం ఘనపూర్ గ్రామంలో రాఘవేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కుమార్ గౌడ్, వార్డ్ సభ్యులు ఈశ్వరమ్మ, నరసింహ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ జైపాల్, క్రిష్ణకాంత్ గౌడ్, సీనియర్ నాయకుడు విష్ణు రెడ్డితో పాటు సుమారు 200 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామం ఉప సర్పంచ్ విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పటాన్ చెరు మండల వైస్ ప్రెసిడెంట్ మెరు శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, కైల రాజిరెడ్డి, కైల శ్రీనివాస్ రెడ్డి, కైల సత్యం రెడ్డి, మలగల్ల కుమార్, కైల సంతోష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీకి చెందిన టిల్లు గౌడ్, అబ్దుల్ ఆజంతో పాటు 200 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.





# ఉస్మాన్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

## పాల్గొన్న అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ • ఆశీర్వదించండి..అవకాశం ఇవ్వండి

పటాన్ చెరు-విశాలభారతి: పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. గల్లి గల్లిలో, గ్రామ గ్రామాన కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ప్రచారం జోరుగా సాగుతోంది. 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించిలని ప్రజలను కోరుతున్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్ నగర్ గ్రామంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్ కు ఘన ఉస్మాన్ నగర్ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని తెలిపారు. ఇంటి బిడ్డగా తనకు ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోకూరి భూపాల్ రెడ్డి, రామ్ మోహన్, శంకర్ వారి బృందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ సర్పంచ్ కల్పన శ్రీనివాస్, కంటెస్టెడ్ కౌన్సిలర్ పర్స పద్మ, శ్యామ్ రావు, మాజీ ఉప సర్పంచ్ కావాలి రాములు, మాజీ వార్డు సభ్యులు సంగెం పెంటయ్య, తలారి శ్రీలత, విష్ణు, బొర్రా కమలమ్మ, దర్శనం దేశరత్, దర్శనం కుమార్, మునిసిపాలిటీ జర్నల్ సెక్రెటరీ గాండ్ల వినోద్ కుమార్, విలేజ్ ప్రెసిడెంట్ బొర్రా సుధాకర్, ఇప్పరి శ్రీనివాస్, పర్స గాంధీ, గొల్ల సాయి, కమ్మరి శివ, కమ్మరి కృష్ణ, చారి, వడ్ల వేణు, అంతగిరి పల్లి శ్రీనివాస్, పండు, సోషల్ మీడియా ఇంఛార్జి సంగెం పవన్, వంశీ, ఈశ్వర్, సంతోష్, రాధ, సాయి, భారత్ కుమార్, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.





# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్ విశాలభారతి:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బి బ్లాక్ లో బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య పున్నారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జ్ దీపఅనిల్ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆర్ లక్ష్మి, మాట్లాడుతూ ఇందిరా గాంధీ హయాంలో ఏ రంగంలోనైనా మహిళలకు ఎంతో ప్రోత్సాహం దక్కేదని తను మహిళల పట్ల ఎంతో శ్రద్ధ చూపేదని కావున మళ్లీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని మహిళా రాజ్యం తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా వైస్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి, డివిజన్ మహిళా నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.